




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 07 సెప్టెంబర్ 2025


## భక్తులకు అసౌకర్యం కలగకుండా నిమజ్జనం ఏర్పాట్లు

- పి ప్రావిణ్య, జిల్లా కలెక్టర్
- సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా ఉండేలా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య అన్నారు. శనివారం సాయంత్రం సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాటులను కలెక్టర్ , సంగారెడ్డి ఆర్డిఓ రవీందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు తాగునీటి వసతి తో పాటు మహబూబ్ సాగర్ చెరువు కట్టపై విద్యుత్ దీపాలతో అలంకరించడంతోపాటు అవసరమైన భద్రత ఏర్పాటు వినాయక నిమజ్జనం స్థలంలో అవసరమైన క్రేన్లను ఏర్పాటు చేయడం, పడవలు,గజ ఈతగాళ్ల ను అందుబాటులో ఉంచడం, లాంటి కార్యక్రమాలను చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అగ్నిమాపక శాఖ మత్స శాఖ ,పోలీస్ ,రెవిన్యూ, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది సమన్వయంతో వినాయక నిమజ్జనానికి కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిమజ్జోత్సవం సందర్భంగా మెహబూబ్ సాగర్ చెరువు కట్టపై తాత్కాలికంగా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు పర్యవేక్షణ లో వినాయక నిమజ్జనాలు జరిగేలా చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.ఐదవ రోజు నుండి ఏర్పాట్లు చేయడం జరిగింది. మండల కేంద్రాల్లో వున్న చెరువులు వద్ద, గ్రామీణ ప్రాంతాల్లో చెరువులవద్ద భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మహబూబ్ సాగర్ చెరువు కట్టపై తిరుగుతూ వినాయక నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ ల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం

- దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.
- నారాయణఖేడ్ లో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మంత్రి.
- ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం.
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య.

2లో



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందన్న బాపూజీ మాటలను నిజం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ మా ఫంక్షన్ హాల్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవం

## మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జగ్గారెడ్డి

### స్వయంగా ట్రాఫిక్ క్లియర్ చేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి లో నిమర్జనం ఉత్సవం సందర్భంగా మున్సిపల్ సిబ్బందిపై జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు రోడ్డుపై చెట్లు నరికి వాటిని తీయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు తానే స్వయంగా రోడ్డుపై ట్రాఫిక్ క్లియర్ చేసి వాహన రాకపోకలను స్వయంగా పర్యవేక్షించారు. వాహనదారులకు ఇబ్బంది కలగకుండా తానే స్వయంగా రంగంలోకి దిగి సంగారెడ్డి మొత్తం ట్రాఫిక్ ని పర్యవేక్షించి వినాయక శకటాలను చెరువు వైపు మళ్ళించారు. సంగారెడ్డి మొత్తం ఆటోలో తిరిగి ఎవరికి ఇబ్బంది కలగకుండా వ్యవహరించారు దీనిపై సంగారెడ్డి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.





## ఇంకెంతకాలం ఈ యూరియా బాధలు..?



2లో

చేగుంట::మేజర్ న్యూస్::ు- ఆరుగాలం కష్టించి పండించే పంటలకు సకాలంలో అందాల్సిన ఎరువులు అందకపోతే,ఆ పంట ఎదగక రైతులు తీవ్ర నష్టాల పాలవుతారు. వర్షాకాలంలో వేసిన పంటలకు సరైన మోతాదులో

## యాబై ఐదు రకాల నైవేద్యాలు సమర్పణ



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ శ్రీ వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గురునానక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ పవిత్ర దినాన 55 రకాల ప్రసాదాలు సమర్పించి గణపతి బాప్పాకు మహాపూజ నిర్వహించారు. భక్తులందరూ ఈ శుభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ మహోత్సవం ఆధ్యాత్మికత, భక్తి, సత్సంగం, మరియు అన్నదానం నిర్వహించారు. వినాయకుడిని శ్రద్ధాభక్తులతో పూజించారు.

## జీఎస్టీ తగ్గింపుతో పేదలకు మేలు

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి**

**- ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం**



**జిన్నారం మేజర్ న్యూస్:** జీఎస్టీ రేట్లను తగ్గించడంతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జీఎస్టీ తగ్గింపు వల్ల సామాన్యులకు నిత్యావసర వస్తువులపై భారం తగ్గిందని, ఇది ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. పేదల సంక్షేమమే ఎజెండాగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్రెడ్డి, అశోక్, రాజిరెడ్డి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపి నాయకులు రాజిరెడ్డి, సుధాకర్, రాజు, అశోక్ కుమార్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం



సందర్భంగా,ఉపాధ్యాయ అవార్డు ల ప్రధాన కార్యక్రమానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ. ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించింది దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన దివంగత రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ప్రత్యేక సెప్టెంబర్ ఐదును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి మంత్రి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మనదేశంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం ఇచ్చారన్నారు. గురువులు తమ విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందని అని అన్నారు. ఒక ఇంజనీరు ప్రాజెక్టులో నిర్మిస్తే సైంటిస్టు రాకెట్లను తయారుచేస్తే డాక్టర్ వైద్యం చేస్తాడు కానీ వీరందరిని తయారు చేసేది ఉపాధ్యాయులు అన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని గురుకు సమాజంలో అత్యున్నత స్థానం ఉందన్నారు సమాజ నిర్మాతలు మార్గదర్శకులు ఉపాధ్యాయులు అన్నారు విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులేనని అన్నారు.రాష్ట్రంలో నాణ్యమైన అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు 10 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు డైట్ చార్జీలను 40% కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల పిల్లలు కలిసిమెలిసి చదువుకోవడానికి అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు నియమించింది అన్నారు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దేశంలోని మొట్టమొదటిసారిగా విద్యా కమిషన్ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని. యువతలో నైపుణ్యాల పెంపు కోసం స్కిల్ యూనివర్సిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసినట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి పేద ప్రజల బంగారు భవిష్యత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యత అని విద్యను నేర్పి తమ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అని ఈ సందర్భంగా మంత్రి ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను ఉపాధ్యాయులు బోధించే విద్యను ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగడం విద్యార్థుల బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నపుడు చేరాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికైన అధ్యాపకులకు లకు మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షట్కర్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# ఇంకెంతకాలం ఈ యూరియా బాధలు..?

యూరియా లేకపోతే దిగుబడి తగ్గిపోతుంది. అందుకే రైతులు యూరియా కోసం కొన్ని రోజులుగా అర్ధరాత్రి,ఉదయం లేచింది మొదలు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు చేరుకొని టోకెన్ల కోసం గంటల కొద్ది యుద్ధం చేయాల్సి వస్తోంది. అక్కడ విజయం సాధిస్తే మరికొన్ని గంటల పాటు దుకాణాల వద్ద యూరియా పొందెందుకు యుద్ధం తప్పడం లేదు. రోజులో సగం దినం యూరియా వేటలోని యుద్ధంలోనే గడిచిపోతుంది. అయినా వేసిన పంట యవ్వన దశ తిష్ట కోసం అవసరమైన బలాన్ని ఇవ్వకపోతే బలహీన పడిపోతుందన్న ఆవేదన నిత్యం రైతులను వేదిస్తోంది.ఆడ, మగ తేడా లేకుండా వరుస కట్టడంలో ఎవరికి వారు అర్ద రాత్రిని ఉదయంగా మార్చుకుంటున్నారు. దొరుకుతాయో లేదో తెలియని ఒకటి రెండు బస్తాల కోసం గంటల కొద్ది పడిగాపులు తప్పడం లేదు. వాటి కోసం కూడా తోటి రైతులతో గొడవలు పెట్టుకోవాల్సి వస్తోంది.రోజులకొద్దీ వరుసలు కట్టినా పంటకు సరిపడా యూరియా దొరక పోవడంతో కుటుంబం మొత్తం వరుస కట్టాల్సిన దుస్థితి ఏర్పడుతొంది. ఒకరికి ఒక బస్తా దొరికితే అదే లైన్ లో ఏదో ఒక చోట నిలిచి ఉన్న కుటుంబ వ్యక్తి అదే పాస్ బుక్ తో వరుసలో నిలుచుండాల్సి వస్తోంది. కనీసం ఒకరికి ఒకటో రెండో బస్తాలు దొరికితే ఇంట్లో పండుకో చేసినంత సంబరపడిపోతున్నారు. రైతులకు సకాలంలో అందాల్సిన ఎరువులు ఒక్కొక్కటిగా రోజుల తరబడి దొరకడంతో ఇతర ఏ పనులు చేసుకునే అవకాశం లేకుండా పోతుంది. అక్కడక్కడ రైతులు ఆందోళనకు దిగుతున్నారు.పంటల రక్షణ కోసం రైతులు పడుతున్న ఆరాటాన్ని చూస్తున్న రక్షక బటులు కూడా కన్నీరు పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. వరుస కట్టిన రైతులు గొడవలు చేసిన ఏమనలేక పోలీసులు రైతులను సముదాయించేందుకే కష్టపడాల్సి వస్తోంది. పంట ఎదిగే సమయంలో ఇవ్వాల్సిన ఆహారపు మందులు ఇవ్వకపోతే,ఎదుగుదల నిలిచిపోయి పంట నీరసించిపోయి, దిగుబడి రాకతే,రైతు రాజవుడేమో కానీ బికారిగా మరొద్దన్న రైతుల వేదనను ఎవరు అర్థం చేసుకుంటారు. ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి రైతులు కష్టించి పండించిన పంటను రక్షించుకునేందుకు నానాతటాలు పడాల్సి వస్తోంది. మండలాల వారిగా వచ్చే యూరియా కోట కేటాయింపుల వల్ల, ఆ యా మండలాల రైతులకు తప్ప వేరే మండల రైతులకు అధికారులు టోకెన్లు ఇవ్వడం లేదు. విషయం తెలియని రైతులు గంటల తరబడి వరుస కట్టి వస్తే, నిరాశ పరుస్తున్న అధికారులను నిందించడం తప్ప చేసేదేమీ లేక వెను తిరుగుతున్నారు. అతి వర్షాల నుండి బతికి బయటపడ్డ పంటలను రక్షించుకునేందుకు రైతులు యూరియా కోసం అనునిత్యం పోరాడాల్సి రావడం సమాజ మనుగడకే దురదృష్టకరం. వవి కాలంలో ఎక్కడ నుండి ఏ ఆపద వస్తుందోననే రైతు జీవితం ఆందోళన భరితం. ప్రకృతికి కోపం వచ్చినా,ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించిన నష్టపోయేది రైతులే. ఇవన్నీ రాతలు రాయడానికి, మాటల్లో చెప్పుకోవడానికి బాగానే ఉన్నా, రైతులు నిత్యం పోరాటం కొనసాగించాల్సి వస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా, వేసిన పంటల ఆధారంగా యూరియా కేటాయింపులు కాగితాల్లో కాకుండా కాలానుగుణంగా,సమయానుసారం రైతులకు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. యూరియా కొరత లేదంటున్నా ప్రభుత్వం రైతు వేదికల వద్ద కిలోమీటర్ల కొద్దీ బారులు తీరుతున్న రైతులకు పనేమీ లేదనుకోవాలా. కో ఆపరేటివ్ సొసైటీలలో యూరియా తెప్పించేందుకు చేగుంట మండలంలోని ఆయా సొసైటీ చైర్మన్లు ఆసక్తి కనబరచడం లేదని, కొందరు రైతుల కోరిక మేరకు తెప్పించక తప్పడం లేదని తెలుస్తోంది.వచ్చేది 450 బస్తాలైతే వెయ్యికి పైగా రైతులు గుమ్మిగూడడంతో తోపులాటకు జరుగుతున్నాయి. వరుస కట్టిన రైతులు తమకు లభిస్తుందో లేదో అన్న సందేహంతో గుంపుగా ఒకరినొకరు తోసు కుంటూ గొడవపడేందుకు సిద్ధమవుతున్నారు. ఇకనైనా అను నిత్య పోరాటం నిలిచిపోయేలా అవసరమైన కొద్దిపాటి యూరియాను త్వరగా తెప్పించి సమస్య తీర్చాలని రైతులు కోరుతున్నారు.

# నాసిరకంగా మిషన్ భగీరథ పైప్లైన్ పనులు

**- పట్టించుకోని హెచ్ ఎం డబ్ల్యు అధికారులు**
**- ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు**




**జిన్నారం మేజర్ న్యూస్:** హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అధికారుల నిర్లక్ష్యంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో గత నెల రోజులుగా కొత్త బస్టాండ్ సమీపంలోనీ ప్రధాన రహదారి పక్కనే మెయిన్ వాల్ పై కప్పు ధ్వంసం కావడంతో స్థానికుల ఫిర్యాదు పై స్పందించిన అధికారులు మరమ్మతులు చేసి గుంతలు బ్యార్ గేజ్ చుట్టి అలాగే వదిలేశారు. దీంతో ఆ దారిపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, ప్రయాణికులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఆవేదన చెందుతున్నారు. వర్షాకాలం గుంతలో నీళ్లు నిల్వ కావడంతో అందులో పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కాగా తాత్కాలిక చర్యల్లో భాగంగా మరమ్మత్తుల అనంతరం క్యాప్ పెట్టకుండా చుట్టూ అడ్డుగా రాళ్లు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఇక 5 మీటర్ల దూరంలో గతంలో పైప్ లైన్ లీకేజీ జరిగి నీరు వృధాగా పోతుండడంతో మిషన్ భగీరథ అధికారులు మరమ్మతులు చేసి జెసిబి తో మట్టి పోయిస్తుండగా పైప్ లైన్ పగిలింది. పైప్ లైన్ చెక్ చేయకుండానే కాంక్రీట్ సిమెంటుతో నాసిరకం పనులతో చేపట్టి మూసివేశారు. అనంతరం అదే చోట నీరు లీక్ అవుతుండడంతో, గత వారం రోజుల నుంచి స్థానిక ప్రజలకు నీరు ఇవ్వడం లేదు అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ వ్యాప్తంగా మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులు తరచూ ఏదో ఒకచోట లీకేజీకి గురై అస్తవ్యస్తంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## వేతనాలు అందక అవస్థలు పడుతున్న ఆరోగ్య సిబ్బంది



**సంగారెడ్డి అర్బన్ మేజర్ న్యూస్.** సంగారెడ్డి జిల్లా డిపిఎంయు ఎన్ హెచ్ ఎన్ స్టాప్ జీతాలు సరిగ్గా రావడం లేదు అని ప్రతినెల సమయానికి జీతాలు పడాలని జూలై, ఆగస్టు పెండింగ్ వేతనాలు విడుద విడుదల చేయాలని డిఎంహెచ్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది తక్కువ జీతంతో పనిచేస్తున్న సిబ్బందికి రెగ్యులర్ ఉద్యోగులగా ప్రతినెల ఒకటో తేదీన చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు అంతేకాకుండా పెంచిన జీతాలను అన్ని ఉద్యోగ క్యాడర్లకు కొత్త జీతాలు చెల్లించాలని కూడా డిమాండ్ చేసినారు ఇందులో నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది సిద్ధార్థ, రోహిణి, యశ్వంత్ ,అరవింద్, శ్రీనివాస్, సాయి ,మధు ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్** సంగారెడ్డి లోని బైపాస్ లో గల మధుర నగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, శనివారం వినాయక నిమర్జనాన్ని పురస్కరించుకొని ఓడిఎఫ్ మధురానగర్ కాలనీవాసులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు మా కాలనీలో చాలా సమస్యలు ఉన్నాయని రోడ్లు బాగా లేవని స్థానిక నాయకత్వం పట్టించుకోని ఎడల వచ్చే ఎన్నికల్లో కాలనీవాసులు ఓట్లు వేయరని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు విట్టల్ ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, వీరన్న, శ్రవణ్ కుమార్, శివరాజ్, మొగులయ్య, శ్రీనివాస్ రావు, ప్రకాష్, మరియు కాలనీ వాసులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా స్టార్ హాస్పిటల్ రెండవ వార్షికోత్సవ వేడుకలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్** సంగారెడ్డి లోని స్టార్ హాస్పిటల్ లో శనివారం రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది అందరూ వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు హాస్పిటల్ ఎండి హరి రాథోడ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్కువ ఖర్చుతో రోగులకు వైద్యాన్ని అందిస్తున్న మా హాస్పిటల్ ని అందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## వేలంలో రికార్డ్ స్థాయి పలికిన వాసవి సంస్థాన్ లడ్డు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్** సంగారెడ్డి లోని వాసవి మాత దేవాలయంలో శనివారం నిర్వహించిన లడ్డూ వేలం రికార్డు స్థాయి పలికింది. ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయలకు సంస్థాన్ అధ్యక్షులు తోపాజి అనంత కిషన్ తనయులు రోహిత్ మరియు హరీష్ దక్కించుకున్నారు. మరియు రెండవ లడ్డును శ్రీనివాస్ డెబ్బై ఆరు వేలకు దక్కించుకున్నారు. డిస్టిక్ ఇంచార్జ్ కొంపల్లి విద్యాసాగర్ మాట్లాడుతూ వాసవి మాత ఆలయంలో ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతాయని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా సహకరించిన వాసవి కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు.

## నేడు బొల్లారం గణేష్ ఉత్సవ కమిటీ గణపతి నిమజ్జన మహోత్సవం



**జిన్నారం మేజర్ న్యూస్:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని హనుమాన్ ఆలయ సమీపంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రగ్రహణం సమీపిస్తున్న సందర్భంగా నిమజ్జన వేడుకలను త్వరగా పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిమజ్జన శోభాయాత్రలో భక్తులు, యువకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు పాల్గొన్నారు.

## బీఎస్ఆర్ కాలనీ గణపతి లడ్డు రూ.2,00,616



**అమీన్ పూర్, మేజర్ న్యూస్** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీఎస్ఆర్ కాలనీ లో ఏర్పాటు చేసిన గణపతి లడ్డును శనివారం వేలం పాట నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు సోమేశ్వరరావు ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట జరిగింది. బీఎస్ఆర్ కాలనీ రోడ్ నెంబర్ 7 లో నివాసం ఉండే సుధాకర్ రూ. 2,00,616(రెండు లక్షల ఆరు వందల పదహారు)లకు లడ్డును వేలం పాటలో దక్కించుకున్నారు. అనంతరం గణేష్ నిమజ్జనాన్ని ఆట పాటల మధ్య అత్యంత వైభవంగా ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... నవరాత్రులు ముగించుకొని గంగమ్మ ఒడికి బయలుదేరుతున్న గణనాథుని లడ్డు వేలంపాటలో శనివారం సొంతం చేసుకున్నాను, ప్రతి ఏటా బి ఎస్ ఆర్ కాలనీలో నిర్వహించే గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు ఆటపాటలతో చక్కని కోలాటాల నడుమ గణేష్ ఊరేగింపు కన్నుల పండుగ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బలరామ జయంతి సందర్భంగా భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు



**పుల్కల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని పెద్దారెడ్డి పేట మరియు బస్వాపూర్ గ్రామాలలో భారతీయ కిసాన్ సాంగ్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల భారతీయ కిసాన్ సంగ్ అధ్యక్షులు జిల్ల మహేష్ బాబు ముదిరాజ్, మాట్లాడుతూ రైతుల కోసం రైతు క్షేమం కోసం పనిచేస్తామని రైతుగా కు ఎటువంటి ఇబ్బందులు జరగనివ్వమని బలరాం జయంతి సందర్భంగా ఆయన తెలిపారు. పెద్ద రెడ్డి పేట గ్రామ కిసాన్ సంగ్ అధ్యక్షుడు శేఖర్, సభ్యులు లక్ష్మయ్య, బస్వాపూర్ గ్రామ సభ్యులు గంగారాం గౌడ్ ,విష్ణయ్య, ఎర్ర గొల్ల రాములు, శ్రీశైలం, సుభాష్ గౌడ్, మరియు రైతులు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# భక్తులకు బై బై చెప్పిన గణనాథులు...

- పేటలో వైబోపేతంగా వినాయక నిమజ్జనోత్సవం...
- డప్పు వాయిద్యాలు. కోలాటం. మహిళల దాండియా ఆటలు.
- పలు సంఘాలు. పెద్దల, స్నేహితులజ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ...




**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్** పట్టణంలో సామూహిక నిమజ్జనోత్సవం1980లో కీర్తిశేషులు బ్రహ్మశ్రీ పాండురంగారావు రామదాసు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ఏర్పడి నిమజ్జోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్లో తలపించే విధంగా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరుగుతుందని సదాశివపేట గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రామదాసు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగులపల్లి పవన్ కుమార్ గౌడ్ లు అన్నారు. శనివారం నాడు వినాయక నిమజ్జనం సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద పురపాలక సంఘం కమిషనర్ శివాజీ వారి సిబ్బంది వినాయక శకటాలకు పూజ లు నిర్వహించి ముందుకు సాగనంపారు. పట్టణంలో 78 వినాయకులను స్థానిక వినాయక సాగర్ లో నిమజ్జనం చేశారు. పలు సంఘాల. పెద్దల. స్నేహితుల జ్ఞాపకార్థం అన్న ప్రసాద వితరణ చేశారు. మొదటగా సోమవంశి ఆర్య సమాజం వారి వినాయకునికి ఉత్సవ కమిటీ పెద్దలు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరం. గడి మైసమ్మ మందిరం. శ్రీ రామ కళామందిరం. శ్రీ మాణిక్ ప్రభు మందిరం. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మందిరం. బసవేశ్వరమందిరం. హనుమాన్ మందిరం. ఈశ్వర మార్కండేయమందిరం లతోపాటు గజానన్ సేవా సదన్ బాయ్స్ యూత్. రాణా ప్రతాప్ యూత్. బజరంగ్ దళ్ బాయ్స్. శివ రుద్ర యూత్. శ్రీ రాఘవేంద్ర యూత్ తదితర దేవాలయాలు యువజన సంఘాలు వినాయకులకు పురపాలక సంఘం ఆధ్వర్యంలోపూజలు నిర్వహించి ముందుకు సాగనంపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ పెద్దలు సభ్యులు మాట్లాడుతూ. సదాశివ పేట పట్టణంలో గత 45 సంవత్సరాలుగా హైదరాబాద్ ను తలపించే విధంగా సామూహిక వినాయక నిమజ్జనం నిర్వహించడం జరుగుతుందని. పట్టణంలోని వినాయక మండపాల నిర్వాహకు లు శాంతియుత వాతావరణం లో సమయపాలన పాటించి నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటేష్. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మునిపల్లి సత్యనారాయణ. చింత గోపాల్. శివరాజ్ పాటిల్, కోవూరు సంగమేశ్వర్. ఓదెల మాణిక్ రావు. చింత సాయినాథ్. అశోక్. చెన్నాకర్. పృథ్వీరాజ్. పాండురంగారెడ్డి. రాచ న్న స్వామి. పట్నం సుభాష్. శంకర్ గౌడ్. గంట శివయ్య. రవీందర్. వెంకన్న. శాంతి కుమార్. నాగన్న. సంగమేశ్వర మందిరంభక్త బృందం పూజారులు జి మోహన్రావు. బి ఎన్ శంకరరావు. ఆకులశివకుమార్ నారాయణరావు. పూర్ణచందర్. మారేపల్లి శివకుమార్. ముంగి మల్లేశం. సుధాకర్. రామ్ రెడ్డి. రా చన్న. ప్రభువు .పరమేశ్వర్. నర్సింలు. సోమ వంశీ ఆర్య సమాజ సభ్యులు విశాల్. భగవాన్. అశోక్. పవన్. అమర్. చింటూ తదితరభక్త బృందం పాల్గొన్నారు.

## నిమజ్జనానికి తరలిన పుల్కల్లోని భారీ గణపతి

- 11 రోజులుగ యువత గణపతికి ఘనంగా పూజలు
- మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిమజ్జనం





**పుల్కల్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలో నాలుగడుగుల భారీ గణపతిని 11 రోజులుగా మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో పూజలు చేసి శనివారం నిమజ్జనానికి సింగూర్ ప్రాజెక్ట్ తీసుకువెళ్లారు అంతకుముందు నిమజ్జనం సందర్భంగా పుల్కల్ లో భారీ కోలాటం, గణపతి చరిత్ర, సాంస్కృతిక కార్యక్రమాలు చేసి ప్రజలకు కనువిందు చేశారు. మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో దాతలకు సన్మానాలు నిర్వహించారు గత 25 సంవత్సరాల నుండి మల్లికార్జున మందిరం వద్ద భారీ గణపతి నిలపడం జరుగుతుంది అదేవిధంగా ఈసారి కూడా 14 అడుగుల భారీ గణపతిని నిలపడం జరిగిందని యూత్ సభ్యులు తెలిపారు.

# ప్రకృతి సంరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

- తొగరపల్లి ఉన్నత పాఠశాల లో మెగా వన మహోత్సవం లో మొక్కలు నాటిన కలెక్టర్
- పిఎం శ్రీ స్పోర్ట్స్ మెటీరియల్ను విద్యార్థులు వినియోగించుకోవాలి
- పరీక్షలకు ముందే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించాలి
- పదవ తరగతి పరీక్షల్లో శాతం ఫలితాలు సాధించాలి.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శనివారం కొండాపూర్ మండలం తొగరపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆవరణలో మెగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు- వనమహోత్సవం కార్యక్రమం విద్యార్థులకు పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలకు ముందుగానే అన్ని అంశాలపై విద్యార్థులు పట్టు సాధించి శత శాతం ఫలితాలు సాధించేలా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. శత శాతం ఫలితాల సాధనకు విద్యార్థులకు సరైన మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. తొగరపల్లి ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ కింద స్పోర్ట్స్ మెటీరియల్ కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. కంప్యూటర్ పరిజ్ఞానంపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇటీవల నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో అమలవుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పథక కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్వో ప్లాంట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించారు వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు అందుకున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు సరఫరా ఐన బెడ్ షీట్లు , దుప్పట్ల ను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను చదివినయోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత విద్యావంతులుగా క్రమశిక్షణ పౌరులుగా రూపొందాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేత మరియు సన్మానం



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్** మండల కేంద్రమైన మొగుడంపల్లి మండలం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ప్రభుత్వ లాంఛనంగా మండల విద్యాధికారి ఎండి జాఫర్ అలీ సార్ ఆధ్వర్యంలో మరియు కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశం, ధనశ్రీ ప్రధానోపాధ్యాయుల చేతుల మీదగా ఈరోజు 19 మంది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి అవార్డులు బహుకరించడం జరిగింది. మొగుడంపల్లి మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు పొందిన SGT ఉపాధ్యాయులు బి. కిషన్, జి. జీవన జ్యోతి, బి. శాంత్ కుమార్, అన్రాజ్, యేసయ్య, సుమలత, చిట్టిబాబు, సుభాష్, పర్వీన్ బేగం, సుమయ నిస్సాత్, PSHM స్వర్ణ కుమారి, మక్సుద్ హైమద్, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు వరాల్ , మదన్మోహన్, ఎండి మోసిన్, సుల్తాన్ ఆజాం, శకయ్య, సిద్ధప్ప, దాల్ సింగ్, మండల స్థాయి అధికారులు వివిధ సంఘాల నాయకులు. మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, అవార్డులు బహుకరించడం జరిగింది. ఉత్తమ ఉపాధ్యాయ కార్యక్రమంలో నిమ్మల కిష్టయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి , జహీరాబాద్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ శివశకర్,sc st అధ్యక్షులు దేవి సింగ్ వివిధ తెలిపారు సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది SGT యూనియన్ జిల్లా శాఖ మరియు SGTU మండల శాఖ తరపున శుభాకాంక్షలు

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పుష్ప నగేష్





**రామచంద్రపురం మేజర్ న్యూస్** పటాన్చెరు నియోజకవర్గ అమీన్పూర్,శేరిలింగంపల్లి నియోజకవర్గా మియాపూర్,రామచంద్రపురం డివిజన్ లో ఉన్న మల్లికార్జున నగర్ కాలనీ,అవతార్ అపార్ట్మెంట్స్ లలో వినాయక నవరాత్రుల చివరి రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో,అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.

## జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమర్జన ఉత్సవం

### - నిమర్జనానికి తరలిన వందలాది వినాయకులు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్** సంగారెడ్డిలో వినాయక నిమర్జనం ఘనంగా జరిగింది. పిసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా సంగారెడ్డి పురవీదుల గుండా వేలాదిగా బారులు తీరిన జనసంద్రం మధ్య వినాయకులు నిమర్జనానికి కదిలాయి. నిమర్జనం ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జగ్గారెడ్డి ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిమర్జనం ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగానికి సూచించారు. చైతన్య యువజన సంఘం వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద వినాయకులకు స్వాగతం పలికిన జగ్గారెడ్డి, తోపాజి అనంత కిషన్ వినాయకులకు పూలమాలలు వేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. సంగారెడ్డిలో జరిగిన ఈ కార్యక్రమానికి సంగారెడ్డి చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిగా ప్రజలు తరలివచ్చి వినాయక నిమర్జనం ఉత్సవాన్ని ఆసక్తిగా తిలకించారు.

## వృధాగా పోతున్న ట్యాంక్ నీరు

### జర పట్టించుకోండి సారూ



**జిన్నారం మేజర్ న్యూస్:** జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని పాత ట్యాంక్ నీరు నిండి వృధాగా పోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా ట్యాంక్ నిండి వృధాగా నీరు పోతున్న పట్టించుకునే నాధుడే లేదని మండిపడుతున్నారు. నిత్యవసరాలకు ఉపయోగపడే నీరు నేల పాలవుతోందని వాపోతున్నారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే జిన్నారం మున్సిపల్ లో లో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. నీటి వృధా పరిస్థితి ఇలాగే కొనసాగితే లేనిపక్షంలో నీటి ఎద్దడికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.

## మండలంలో వినాయక లడ్డూ వేలం లక్షల్లో



**కొండాపూర్ మేజర్ న్యూస్** కొండాపూర్ మండలంలో వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా జరిగిన లడ్డూ వేలంపాటల్లో ఈసారి లక్షల్లో పలికాయి.మల్కాపూర్ శివారులోని సంతోష్ నగర్ కాలనీలో పి. గోపాల్ రూ. 1,65,000కు లడ్డూను సొంతం చేసుకున్నారు.మల్కాపూర్ గ్రామంలో శివా యువజన సంఘం నిర్వహించిన లడ్డూను దాస్ రూ. 45,000లకు పొందాడు. మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా లడ్డూలు లక్షల్లో వేలం పాట లో దక్కించుకున్నారు, “ఎవరు ఏ మొక్కలు పెట్టుకున్నారో వాటిని తీర్చే శక్తి వినాయకుడిది” అన్న విశ్వాసంతో భక్తులు ఉత్సాహంగా వేలంపాటలో పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి గణనాథుడు

### - భక్తులకు బై బై చెప్పిన గణనాథులు



**నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్** బాచేపల్లి లో వైబోపితంగా వినాయక నిమజ్జనోత్సవం డప్పు వాయిద్యాలు. కోలాటం. మహిళల దాండియా ఆటలు పెద్దల, స్నేహితుల మరియు పెద్దలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నారాయణఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామంలో శివపుత్ర యూత్ ఆధ్వర్యంలో 18వ సారి గణనాథుని మండపాన్ని నిర్వహిస్తూ తొమ్మిది రోజులు ఘనంగా గణనాథునికి పూజలు చేసి శుక్రవారం నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం జరుగుతుందని బాచేపల్లి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు గత 18 సంవత్సరాలుగా శివ పుత్ర యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపనీ నిర్వహిస్తూ ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా ఆటపాటలతో రోజు తప్పించి రోజు అన్న శాంతి కార్యక్రమాన్ని ఘనంగా తలపించే విధంగా సామూహిక వినాయక నిమజ్జనం నిర్వహించడం జరుగుతుందని. సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యూత్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## మూడు లక్షల 60000 రూపాయలకు లడ్డూలు సొంతం చేసుకున్న విశాల్ రెడ్డి



**రామచంద్రపురం మేజర్ న్యూస్** రామచంద్రపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం యొక్క నిమర్జన కార్యక్రమంలో పాల్గొని,ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన లడ్డూ వేలం పాటలో పాల్గొని లడ్డూ లను 3,60,000 తో గెలుచుకున్న విశాల్ రెడ్డి,2,60,000 గెలుపొందిన శ్రీనివాస్ రెడ్డి సతిమణి వనజ గార్లకు శుభాకాంక్షలు తెలుపుతూ లడ్డూ ప్రసాదాన్ని అందజేసిన రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారు.

## ఉపాద్యాయులకు ఘనంగా సన్మానం



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్** రాయికోడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయులు, అంగన్వాడీ సిబ్బందికి శనివారం నాడు కర్చ ల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్వే పల్లి రాధాకృష్ణ జయంతి ఉపాద్యాయ దినోత్సవం ను పురస్కరించుకుని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాద్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజం లో అన్ని రంగాలను నిర్మించేది ఉపాద్యాయులేనని వారిని అందరం గౌరవించాలని తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయులు జి.నర్సింలు, పంచాయతీ కార్యదర్శి వసంత్, ఉపాద్యాయులు సమీనా బేగం, డి.నాగరాజు, ఎం.సురేఖ, ఎం.శ్రీదేవి, ఓ.గంగమణి, ఏ.యాదయ్య, ప్రకాష్ రావు, కర్చల్ ప్రాథమిక పాటశాల ఉపాద్యాయులు ధన్ రాజ్, రాజు, పూర్వపు ఉపాద్యాయుడు సూరయ్య, గ్రామ పెద్దలు, రాజీ రెడ్డి, చంద్ర రెడ్డి, వీరన్న, యువకులు అశోక్, ప్రేమ్ కుమార్, నయీమ్, జగదీష్, ప్రకాష్, సుధాకర్, దిల్ ధర్ ఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ వినాయక లడ్డూ వేలం

## - రూ.2.03 లక్షలకు దక్కించుకున్న భాస్కర్ రెడ్డి

## - కొండాపూర్ మండలంలో వేలంపాటలో రికార్డు ధర



**కొండాపూర్ మేజర్ న్యూస్** కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన వినాయక లడ్డు వేలంపాటలో సీనియర్ నాయకులు ఎక్కిల్లి విజయ భాస్కర్ రెడ్డి అత్యధిక ధర పలికి లడ్డును సొంతం చేసుకున్నారు. భజన మండలి వద్ద జరిగిన వేలంపాటలో భాస్కర్ రెడ్డి రూ.2,03,000 కు వినాయక లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “లడ్డూ వేలంలో వచ్చిన మొత్తాన్ని భజన మండలి అభివృద్ధికి వినియోగిస్తాం. మల్కాపూర్ గ్రామ ప్రజలందరికీ ఈ ప్రసాదాన్ని పంచి, అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని గణపతిని ప్రార్థిస్తున్నాను. తొలిపూజ వినాయకుడికే చేస్తాం కాబట్టి ఆయనే అందరినీ ఎల్లప్పుడూ ఆశీర్వదించాలి” అని భాస్కర్ రెడ్డి అన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయం వట్టిపల్లి, రాజకీయ పార్టీ అధ్యక్షుల సమావేశం




**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.** వట్టిపల్లి మండల కేంద్రం ,మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షుల సమావేశము తేదీ 8 -9 -25, సమయము 11 - 00గం,,ని,,లకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో అంజయ్య తెలియజేసినారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు 20 25 ,ఓటర్ల జాబితా మరియు పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన వివరములు 22 గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించబడిన, ఓటరు జాబితాలో ఏదైనా మార్పులు చేర్పులకు సంబంధించిన విషయములు చర్చించనున్నట్లు తెలిపినారు .అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు సమావేశానికి హాజరు కాగలరని ఎంపీడీవో అంజయ్య కోరుచున్నారు.

# సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి, జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్.** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం వివిధ ఆటల పోటీలు ఏర్పాటు చేసి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తమ జీవిత అనుభవాలను విద్యార్థులతో పంచుకొని, వారికి ప్రేరణనిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ ఈ. జ్యోతి రెడ్డి మాట్లాడుతూ మానవతా సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. అంకితభావంతో పనిచేస్తున్న అధ్యాపకులను సన్మానించి అభినందించారు.విద్యార్థులు క్రమశిక్షణ, వినయ విధేయతలతో మెలుగుతూ ఉన్నతమైన ఆలోచనలతో జీవితం గడపాలని ఆయన సూచించారు. ఈ వేడుకలో అధ్యాపక బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా మహ్మద్ పీర్ బాబాన్ సబ్ ఉర్సు ఉత్సవాలు

## ఒంటెలు,గుర్రాల పై పీఠాధిపతిని ఊరేగింపు

## గంధం (సందల్)తో దర్గా వద్ద ప్రత్యేక పూజలు



**పుల్కల్ మేజర్ న్యూస్** కుల మతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవలలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని,దేవుని కృపకు పాత్రులవుతాని దర్గా పీఠాధిపతి మహమ్మద్ అబిద్ హుస్సేన్ సత్తారుల్ ఖాద్రి సాహెబ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పరిధిలోని సింగూర్ గ్రామం లోని దర్గా వద్ద గత రెండు రోజులు గా హజారత్ మహమ్మద్ బాబాన్ షా వలీ.(ర. హ) దాదా హజాద్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో వివిధ జిల్లాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలు చేశారు. శనివారం సాయంత్రం పీఠాధిపతిని ఇంటి నుండి గంధం (సందల్) ఒంటెలు, గుర్రాల పైన కూర్చోబెట్టి బ్యాండ్ మేళాలతో గ్రామ పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు. భక్తులతో కలసి ఆయన దర్గా వద్దకు చేరుకొని గంధం సంధాల్, రోజ్ వాటర్, గులాబీ పువ్వులతో దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సాయంత్రం యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించగా 18 టీములు పాల్గొన్నాయి. దీనిలో విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి సంగారెడ్డి, ద్వితీయ బహుమతి సింగూర్ యువ చైతున్య టీంలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా రెడ్డి, దర్గా ఫీఠధాపతి ఇద్దరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టేకుర్ దర్గా ఇంతియాజ్ సాహెబ్, జహీరాబాద్ దర్గా హరుణ్ సాహెబ్, బోడ్మట్ పల్లి హషం సాహెబ్, సద్దాం సాహెబ్ కర్ణాటక, గౌస్ సాహెబ్ కర్ణాటక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గోవర్ధన్, రామచందర్ రెడ్డి, అంజయ్య, సంగమేశ్వర్, వీరారెడ్డి, ఎర్ర గంగారాం, మధుసూదన్, ఎర్ర నాగరాజు, దత్తు, ఎర్ర వెంకట్, మన్నే విజయ్,చెన్నాగౌడ్, ఎర్ర శేఖర్, పి.యదయ్య, దర్గా కమిటీ మెంబెర్స్ సయ్యద్ అజ్మత్, నఖీబ్, ఖయ్యుమ్, ఇస్మాయిల్ సింగూర్ గ్రామ ప్రజలు తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక లడ్డూ వేలం పాట

## - మొదటి లడ్డు రూ.7 లక్షలకు దక్కించుకున్న బాలగౌని సాయి చరణ్ గౌడ్

## - రెండవ లడ్డు 3 లక్షల 40 వేలు

## - మూడవ లడ్డు రూ.2 లక్షల 50 వేలు

**పటాన్ చెరు మేజర్ న్యూస్** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామం గణేష్ గడ్డలో స్వయంభుగా వెలసిన సిద్ధి వినాయక ఆలయంలో గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన శనివారం వినాయకుడి మూడు లడ్డూలను వేలంపాట వేశారు. వేలంపాటలో మొదటి లడ్డును తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు సాయి చరణ్ గౌడ్ రూ.7 లక్షలకు దక్షించుకున్నారు. రెండవ లడ్డును రామచంద్రాపురం పట్టణానికి చెందిన వరుణ్ రూ.3 లక్షల 40 వేలకు దక్కించుకున్నారు. మూడవ లడ్డు రుద్రారం గ్రామానికి చెందిన పట్నం రామారావు రూ.2 లక్షల 50 వేలకు దక్కించుకున్నారు. వేలంపాటలో వినాయకుడి లడ్డూను దక్కించుకున్న భక్తులకు ఆలయ సిబ్బంది శ్రీ సిద్ధి గణపతి స్వామి వారి దర్శనం చేయించి, వారిని సన్మానించి లడ్డూలను అందజేశారు. స్వామివారి లడ్డును దక్కించుకోవడంతో ఎంతో సంతోషంగా ఉందని భక్తులు తెలిపారు. వినాయకుడి కృప ఆశీస్సులతో తమ కుటుంబం సభ్యులతో పాటు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, గణేష్ దేవస్థానం మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, ఆలయ ఈఓ లావణ్య, ఆలయ ధర్మకర్తలు కృష్ణవేణి, బి.మంజుల రామ్ గోపాల్, నర్సింలు, నాగరాజుగౌడ్, వడ్డే నర్సింలు, జ్ఞానేశ్వర్, నారాయణ, ఆదిత్య రెడ్డి, రుక్మారెడ్డి, నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహ గౌడ్, జూనియర్ అసిస్టెంట్లు ఈశ్వర్, సోమేశ్వర్, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ, అజయ్ పంతులు, జగదీష్ స్వామి, సంతోష్ జోషి, చంద్రశేఖర్, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





# ఐబి వద్ద విద్యుత్ స్తంభానికి మంటలు

## - సకాలంలో స్పందించిన విద్యుత్ అధికారులు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్** వినాయక నిమర్జనం సందర్భంగా స్థానిక ఐబీ వద్ద విద్యుత్ స్తంభానికి మంటలు అంటుకొని ఎగిసిపడ్డాయి. దీనితో ప్రజలు భయాందోళనకు గురయ్యారు రోడ్లపై ట్రాఫిక్ భారీగా నిలిచిపోయింది విద్యుత్ శాఖ అధికారులు సకాలంలో స్పందించి మంటలను ఆర్పి వేశారు. పెద్ద ప్రమాదం తప్పడం తో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**సంగారెడ్డి, జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్.** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శాంతినగర్‌లోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమ ఆరంభంలో సెయింట్ ఆంథోనీస్ విద్యా సంస్థల అధినేత ఈ. సోలోమోన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు గౌ. శ్రీమతి ఈ. అరుణా రెడ్డి, డైరెక్టర్ ఈ. విజయ్ కుమార్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ హెడ ఈ. జయబాల రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ లక్కిశెట్టి తదితరులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళు లర్పించారు. తరువాత 9వ తరగతి విద్యార్థిని మధుమతి స్వాగత నృత్యగీతంతో వేడుకలను ప్రారంభించింది. ప్రధానోపాధ్యాయురాలు ఈ. అరుణా రెడ్డి మాట్లాడుతూ “బడి అనే నారుమడిలో విద్య అనే విత్తనం వేసి, అక్షరమనే నీరు పోసి, చెడు అనే కలుపు తీసి, మంచి నీతి అనే ఫలితాన్ని సమాజానికి అందించే వారే ఉపాధ్యాయులు” అని ఉపాధ్యాయుల మహత్తును కొనియాడారు. గురువు అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని ప్రసాదించే చైతన్యశిల్పి అని, గురువు స్థానాన్ని ఎప్పటికీ ఎవ్వరూ భర్తీ చేయలేరని ఆమె అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గౌ. ఈ. విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “సమాజంలో అమ్మానాన్నల తరువాత అత్యున్నత స్థానంలో నిలిచే వ్యక్తి ఉపాధ్యాయుడు. అందుకే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటాం” అని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల కోసం క్రీడా, సాహిత్య పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల యాజమాన్యం ప్రతి ఉపాధ్యాయునికి ఘన సన్మానం చేసి, జ్ఞాపికలు అందజేసింది. ఈ కార్యక్రమంలో యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి

## - మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి
## - బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు భవాని



**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్** . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సమక్షంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అవుసుల భవాని నరసింహ చారి. చిలపల్లి మాజీ ఎంపిటిసి దామోదర్.. పెద్ద శంకరంపేట మాజీ వార్డు సభ్యులు హరికిషన్ తో పాటు కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి దాదాపు 200 మందికి పైగా కార్యకర్తలు మహిళలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారిని మోసం చేస్తుందని విమర్శించారు.. రైతులకు సరైన సమయంలో యూరియా సరఫరా చేయకపోవడంతో పాటు వ్యవసాయానికి కరెంటు కోతలు విధిస్తూ అన్ని రకాలుగా రైతులను మోసం చేస్తుందన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీతోనే పెద్ద శంకరంపేట మండలం అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలను సైతం అన్ని రకాలుగా మోసం చేస్తుందన్నారు.. ప్రస్తుత నారాయణఖేడ్ ఎమ్మెల్యే అబద్ధాలు చెబుతున్నారని వాటిని ప్రజలు నమ్మవద్దన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక రకాలుగా మోసం చేస్తుందని పేర్కొన్నారు.. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అందరిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్. నాయకులు బి దత్తు.. సురేష్ గౌడ్ మాణిక్ రెడ్డి నీల కంటి విట్టల్ రవీందర్ విట్టల్ గౌడ్.. సుభాష్ చంద్రశేఖర్ శంకర్ గౌడ్ అశోక్ శంకరయ్య ప్రకాష్ యాదుల్ దుర్గయ్య ఆయా గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# నిమర్జన కార్యక్రమాన్ని సాఫీగా పూర్తి చేయాలి

## - జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్



**జిన్నారం మేజర్ న్యూస్:** గణేష్ నవరాత్రుల సందర్భంగా పూజలు అందుకున్న గణనాథుల నిమర్జన కార్యక్రమాన్ని సాఫీగా పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బొల్లారం మున్సిపాలిటీలోని మాధవానికుంట ను ఆయన పరిశీలించి ఏర్పాట్లను గమనించారు. నిమజ్జన సందర్భంగా చేసిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతంగా సాఫీగా నిమర్జన కార్యక్రమాన్ని జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరి గణపతి నిమర్జనం వరకు అధికారులు చెరువుల కుంటల వద్ద అప్రమత్తంగా ఉండి ప్రశాంతంగా ముగించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ బి.కిషన్, సిఐ ఎం.రవీందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడి మాధవరావు, ఏఈ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ఓ నర్సింలు, ఏఈ కిష్టయ్య, వివిధ శాఖల సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ నిమజ్జనం



**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్** పెద్ద శంకరంపేట గ్రామాలలో గణేష్ నిమజ్జన ఉత్సవాలను వైభవంగా జరుపుకున్నారు. శుక్రవారం రాత్రి నుండి శనివారం వేకువ జాము వరకు నిమజ్జన ఉత్సవాలు నిర్వహించారు. ఆయా వినాయక మండపాల నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై వినాయకుల నుంచి పట్టణ పురవీధుల గుండా భజనలు కీర్తనలు చేస్తూ యువకులు ముత్యాలు చేస్తూ తిరుమలాపూర్ చెరువులో వినాయకులను నిమజ్జనం చేశారు..

# చత్రపతి శివాజీ గణేష్ శోభయాత్ర



**కొల్చారం మేజర్ న్యూస్** మెదక్ జిల్లా కొల్చారం మండలం గ్రామ చత్రపతి శివాజీ గణేష్ శోభయాత్ర కనువిందు చేసింది ప్రతి సంవత్సరం చత్రపతి శివాజీ యువకులు వినాయక నవరాత్రుల కార్యక్రమం యువకులు వివిధ రకాల కార్యక్రమాలతో అందరి చూపు ఆకర్షించే విధంగా కార్యక్రమాలు చేపడతారు వినాయక నవరాత్రులు భక్తిశ్రద్ధలతో వినాయకుని శరణు పొంది శనివారం వినాయక శోభయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ శోభాయాత్రలో చిన్న పెద్ద లేకుండా లేకుండా డీజే చెప్పులతో విద్యుత్ క్రాంతి దీపాలతో కొల్చారం వీధులు కనుల విందు పరిచాయి ఈ శోభాయాత్రలో వివిధ రకాల దేవత విగ్రహాలతో కొల్చారం వీధుల్లో భక్తి పారవశ్యంలో నిండిపోయింది చత్రపతి శివాజీ గణేష్ రాకతో గల్లీ గల్లీలో మహిళా మణులు మంగళహారతులు ఇచ్చే పూజలు చేశారు యువకులు డిజే చప్పుడుతో స్టెప్పులు వేశారు మహిళ మణులు కోలాటం నృత్యంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సాకేత్ అఖిల్ శ్రీధర్ నాగరాజు ప్రసాద్ ప్రేమ్ సాయి తేజ సంజయ్ విజయ్ దీక్షిత్ మనీష్ యశ్వంత్ క్రాంతి ముత్యం ప్రవీణ్ కుమార్ గంగసాని రాజిరెడ్డి వనమాల శ్రీధర్ అనిల్ వడ్ల శ్రీనివాస్ జూలకంటి నాగేందర్ శివకుమార్ గౌడ్ వినాయక మండలి సభ్యులు ఈ చత్రపతి శివాజీ గణేష్ శోభాయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జీఎస్టీ తగ్గింపుతో పేద మధ్యతరగతి ప్రజల్లో ఆనందం

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్...
- దుబ్బాకలో మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో...
- ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం...



**దుబ్బాక మేజర్ న్యూస్:** దేశం కోసం దేశ ప్రజల సంక్షేమం కోసం ఎంతటి నిర్ణయమైన తీసుకునే శక్తి కేవలం బీజేపీకి ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న తాజా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేద మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలిగించిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలు తెలుపుతూ దుబ్బాకలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేష్ గౌడ్ మాట్లాడుతూ దసరా బతుకమ్మ, దీపావళి పండుగల ముందు జీఎస్టీ తగ్గింపు రావడం ఆనందాన్ని రెట్టింపు చేసిందని అన్నారు. ఈ జీఎస్టీ తగ్గింపు వల్ల కేంద్ర ప్రభుత్వానికి సుమారు రూపాయలు 40,000 కోట్ల మేర ఆదాయం కోల్పోతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేసినప్పటికీ ప్రజల మేలు కోసం ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా పేదల పట్ల మోడీకి ఉన్న మమకారం చిత్తశుద్ధి మరోసారి బయటపడిందని పేర్కొన్నారు. 60 సంవత్సరాలు దేశాన్ని పరిపాలన కాంగ్రెస్ పార్టీకి రకరకాల పన్నుల పేరుతో ప్రజలను వేధించిందని నరేంద్ర మోడీ నేతృతంలోని బిజెపి ప్రభుత్వం జీఎస్టీ పేరుతో గతంలోనే పన్నులను తగ్గించిందని ఇప్పుడు మరోసారి పూర్తిగా తగ్గించిందని అన్నారు. ప్రజల జీవితాలకు మేలు చేయడమే లక్ష్యమని కేంద్రం స్పష్టం చేసిందని ఈ సంస్కరణల వల్ల వ్యవసాయ రంగానికి రైతంగానికి చాలా పెట్టుబడులకు అయ్యే ఖర్చు నుండి ఊరట నిస్తుందని ఆరోగ్య రంగానికి ఊరటగావైద్య రంగం ఇన్సూరెన్స్ రంగాలలో కూడా జీఎస్టీ తగ్గింపు అమలులోకి వచ్చిందన్నారు. ఆసుపత్రి సేవలు వైద్య పరికరాలు ఆరోగ్య బీమా పాలసీలపై పన్ను తగ్గడం వల్ల సాధారణ ప్రజలకు చౌకగా ఆరోగ్య సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఇప్పటి వరకు అధిక ప్రీమియం కారణంగా ఇన్సూరెన్స్ దూరంగా ఉంచిన మధ్యతరగతి కుటుంబాలు ఇకపై తక్కువ ధరల్లో బీమా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న మధ్యతరగతి వర్గం ఈ నిర్ణయాన్ని హర్షిస్తున్నాయన్నారు. ప్రతిరోజూ వినియోగించే సబ్బులు పేస్టులు నూనెలు పాలు కూరగాయల ఉత్పత్తులపై పన్ను తగ్గడం వల్ల ఖర్చులు తగ్గుతాయని పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వారిలో సంతోషాన్ని నింపిందని అన్నారు. జీఎస్టీ తగ్గింపు కేవలం పన్నుల నిర్ణయం మాత్రమే కాదు. ఇది పేద మధ్యతరగతి ప్రజల గుండెల్లో వెలుగులు నింపే కార్యక్రమం అని మోడీ తీసుకున్న ఈ నిర్ణయం దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోనుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సత్తు తిరుమల్ రెడ్డి జిల్లా నాయకులు సుభాష్ రెడ్డి గాజుల భాస్కర్ సుంకోజు ప్రవీణ్ రమణారెడ్డి తొగుట రవీందర్ ఆకుల నరేష్ మద్దుల యాదవ రెడ్డి పుట్ట వంశి బెల్లె సంజీవ్ నక్క శ్రీనివాస్ గొడుగు శివ చెట్ల హరీష్ కళ్యాణ్ శ్రీశైలం యాదవ్ ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పిఎంజెజెబివై నామినికి రెండు లక్షల రూపాయల చెక్కును యుబిఐ బ్యాంకు తిమ్మాపూర్ ఆధ్వర్యంలో అందజేత..



**దుబ్బాక మేజర్ న్యూస్:** దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన పంజా శ్రీనివాస్ తెలంగాణ తేజ ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగిందని. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రత పథకమైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పథకంలో సంవత్సరంకు 436 రూపాయలతో తిమ్మాపూర్ యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా లో భీమా నమోదు చేసుకున్నందున ఆమె భార్య పంజా రాజమణి నామిని గా ఉన్నందున అమేకు రెండు లక్షల రూపాయల చెక్కు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిమ్మాపూర్ బ్రాంచ్ మేనేజర్ ఓం ప్రకాష్ మినన్. వారి ఆధ్వర్యంలో సి ఎఫ్ ఎల్ సిద్దిపేట రూరల్ వారి సహకారం తో ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ ఓం ప్రకాష్ మినన్ సి ఎఫ్ ఎల్ సిద్దిపేట రూరల్ కౌన్సిలర్లు శ్రీనివాస్ సాయి కృష్ణ రాకేష్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిసి గ్రామ తరంగ్ ఏరియా మేనేజర్ రాజు పెద్దగుండవెల్లి బీసీ పరికి నరేష్ సిఏలు సుజాత అరుణ స్వప్న కస్టమర్ లు యాడవరం రమేష్ గౌడ్ బాబురావు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటు

- నివాళులు అర్పించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు



**దుబ్బాక మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య మరణం కార్మిక రంగానికి తీరని లోటని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. భేల్ లో ఎల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తో కలిసి వారికి ఎమ్మెల్యేనివాళు లర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఎల్లయ్య పాత్ర మరువలేనిదని కార్మికుల హక్కుల కోసం ఆయన పోరాటం అందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. సాధారణ కార్మికుడిగా ప్రస్థానం మొదలుపెట్టిన ఎల్లయ్య బీహెచ్ఈఎల్ కార్మికులకు శక్తివంతమైన గొంతుకగా నిలిచారని ఆయన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయన్నారు. ఎల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు అనుచరులకు సానుభూతి వ్యక్తం చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా పోతారెడ్డి పేట హైస్కూల్ కు పేరు తేవడం ఎంతో సంతోషం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్...



**దుబ్బాక మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శమని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని పోతారెడ్డిపేట జిల్లా పరిషత్ హై స్కూల్ లోని ప్రదనా ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ బృందాన్ని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ వారి టీమ్ సన్మానం చేయడం జరిగిందన్నారు. పోతారెడ్డి పేట హై స్కూల్ లోని బిక్షపతి ని అక్బర్ పేట భూంపల్లి మండలం లో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నుకోవడం అదేవిధంగా సిద్దిపేట జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన పద్మజ లు స్కూలుకు గొప్ప పేరు తేవడం ఎంతో మంచి పరిణామంఅన్నారు. పోతారెడ్డిపేట స్కూల్లో విద్యా పరంగా పది గ్రామాలకు ఆదర్శంగా వేళ్ళు విరుస్తుందన్నారు. అదే విధంగా ఇక్కడ ఇన్చార్జి హెడ్మాస్టర్ గా ఉన్న మల్లేశం ను టీచర్ల ప్రమోషన్లు భాగంగా మల్లేశం ఇదే స్కూల్కు గెజిటెడ్ హెడ్మాస్టర్ గా రావడం మాకు సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోని సిద్దిపేట మైనార్టీ విభాగానికి చెందిన జిల్లా జనరల్ సెక్రెటరీ హైమద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్ యాదవ్ మాస్ట సిద్ధిరాములు మాష్టి స్వామి చిట్టబోయిన శివ బాల నరసింహులు సాయి సురేష్ పాల్గొన్నారు.

# సిద్దిపేట నుండి రామయం పేట రోడ్డు వర్షాలకు తెగిపోవడంతో నేటి నుండి ప్రత్యామ్నాయ దారిని ఏర్పాటు చేసిన అర్ టి సి అధికారులు

**దుబ్బాక మేజర్ న్యూస్:** ఇటివల కురిసిన వర్షాలకు సిద్దిపేట-రామాయంపేట రోడ్డులో రాయలపూర్ దగ్గర భారీ వర్షాల కారణంగా బ్రిడ్జి తెగిపోవడం వల్ల బస్సులు మెదక్ వరకు నడుపలేని విషయం మీకు తెలిసినదే. ప్రస్తుతము రామాయంపేట మెదక్ వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతునందున ప్రత్యామ్నాయ దారిని ఏర్పాటు చేసిన అర్ టి సి అధికారులు. బస్సులు కల్వకుంట నార్లాపూర్ పులిమామిడి దొంగల ధర్మారం వెంకటాపూర్ మీదుగా రామాయంపేట-మెదక్ వరకు నేటి నుండి సిద్దిపేట మెదక్ డిపో బస్సులు నడపబడుచున్నవని తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరుచున్నామని తెలిపారు.